# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

తేది.07-03-2022



సర్కులర్ నెం. 5/2022



కామ్రేడ్, *"హోలి మరియు మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో"*

వేజ్ రివిజన్ కమిటీ సమావేశము తేదీలలో మార్పులు జరుగుచున్నవి. 22-02-2022 న జరగాల్సిన సమావేశము చాలా మంది కమిటీ మెంబర్లకు వీలుపడలేదని వాయిదా పడినట్టు తెలిసింది. తిరిగి తేది. 04-03-2022 న చరుగాల్సిన సమావేశము తేది. 10-03-2022 కు వాయిదాపడింది. కారణం వేజ్ రివిజన్ కమిటీ చైర్మన్ గారికి ఆరోజే పార్లమెంట్ కమిటీ సమావేశము యున్నదని తెలిసింది. కావున 10-03-2022 న జరుగగలదని ఆశిస్తున్నాను.

2) తేది. 01-10-2000ల కన్న ముందు టి.ఎస్.ఎం. వచ్చియుండి తేది. 01-10-2000 న లేక ఆ తరువాత రెగ్యులర్ అయిన వారికి ఎన్.ఇ.పి.పి.లో మొదటి ప్రమోషన్ 2004 లో ఇవ్వాలి కానీ 2008 లో ఇచ్చారు. దీనిని సర్కిల్ యూనియన్ సి.జి.ఎం. దృష్టికి తేగా అన్ని జిల్లాల నుండి వివరాలు అడిగినారు. ఒక మహబూబ్‌నగర్ జిల్లా మినహా ఎవరు ఇవ్వలేదు. ఈ విషయము నేషనల్ కౌన్సిల్‌లో గూడా చర్చించినారు. తిరిగి కార్పోరేటు ఆఫీసు అన్ని సర్కిల్స్ నుండి వివరాలు పంపించాలని కోరింది. కావున జిల్లా కార్యదర్శులు దీనిపై చర్య తీసుకోవాలని విజ్ఞప్తి.

3) జె.టి.ఓ. పరీక్ష నిర్వహించటానికి కార్పోరేటు ఆఫీసు సమాయాత్తమవుతుంది. వారి లెక్కల ప్రకారము 2020 వరకు జె.టి.ఓ.లు ఎక్కువగా యున్నారని ఖాళీలు లేవని చెప్పుచున్నారు. ఇప్పుడు 4000లకు పైగా జె.టి.ఒ.లు ఎస్.డి.ఇ.లుగా మారినారు. కావున 2021 సం॥నికి 913 ఖాళీలున్నాయని చెప్పుచున్నారు. మన రాష్ట్రంలో 25 ఖాళీలున్నాయని చెప్పారు. దానిలో 50% డైరెక్టు రిక్రూట్‌మెంట్‌కు పోగా మిగతా 50% లో రోష్టర్ ప్రకారము లెక్కపెడితే ఎన్ని ఖాళీలు ఉంటాయో గుర్తించాలి. దేశంలో 8,9 సర్కిల్‌లలో ఖాళీలు లేవంటున్నారు. ఈ విధంగా ఎన్నో రోజుల నుండి ప్రమోషన్ పరీక్ష గూర్చి ఎదురుచూస్తున్న జె.ఇ. క్యాడర్ వారికి అన్యాయము జరిగింది. దీనిపై కేంద్ర యూనియన్ స్పందించి చర్యలు గైకొనుట మొదలు పెట్టింది. ఈ అస్తవ్యస్త పరిస్థితులలో టి.ఎం., జె.ఇ. పరీక్షలు నిర్వహించాలని ఎంత ఒత్తిడి పెంచినా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ స్పందించక, ఔట్ సోర్సింగ్ /క్లష్టర్ విధానాలపై శ్రద్ధ చూపుట విచారకరము. దీనిపై ఆందోళన కార్యక్రమము చేపట్టాలని కేంద్ర యూనియన్‌కు తెలియచేసాము.

4) ప్రస్తుత పరిస్థితులలో జె.ఇ. క్యాడర్ వారికి ట్రాన్స్‌ఫర్లు చాలా అవసరముగా యున్నది. తేది. 27-08-2021న కార్పోరేట్ ఆఫీసు తలతిక్క ఆర్డర్ ఇచ్చి జె.ఇ. క్యాడర్ వారిని ఇబ్బందులలోనికి నెట్టింది. దీనిపై సర్కిల్ యూనియన్ అందరు అధికారులులతో చర్చలు జరిపింది. వారి ట్రాన్స్‌ఫర్‌ల విషయంలో ఒక నియమ నిబద్ధత చేయాలని సూచించినది. దీనిపై సర్కిల్ ఆఫీస్‌లో కొంత చలనము వచ్చింది. ముఖ్యంగా జె.ఇ. క్యాడర్‌లలో రెండు రకాలు గల అభ్యర్థులున్నారు. 2014 వరకు రిక్రూట్ అయిన వారిని జిల్లా క్యాడర్‌గా, 2014 తర్వాత రిక్రూట్ అయిన వారిని సర్కిల్ క్యాడర్‌గా గుర్తించబడుతారు. వీరిలో చాలా మంది రిక్వెస్ట్ ట్రాన్స్‌పర్ల గూర్చి ఎదురు చూస్తున్నారు. ఈ సమస్యను కొలిక్కి తేవటానికి సర్కిల్ యూనియన్ చర్యలు మొదలు పెట్టింది. ఇది డిలే కావడానికి కారణం జె.ఇ. క్యాడర్‌లో రిక్రూట్‌మెంట్ జరగక పోవుట. రెండవది వారి అప్లికేషన్లు పంపించేటప్పుడు జిల్లా అధికారులు సబ్‌స్ట్యూట్ కావాలంటున్నారు. కావున వారి ట్రాన్స్‌ఫర్‌లు అమలు చేయాలంటే ఒక పద్ధతి కావాలి. దానికి సర్కిల్ యూనియన్ తీవ్రంగా కృషిచేస్తున్నది.

(సి) గజియాబాద్‌లో మనకు పెద్ద ట్రైనింగ్ సెంటర్ యున్నది. దానినే ఎ.ఎల్.టి.టి.సి. గజియాబాద్ అంటారు. ఇది 1975 లో స్థాపించబడినది. ఇది 81 ఎకరాలలో పెద్ద పెద్ద విశాలమైన భవనములతో నిర్మించబడినది. దీని

మార్కెటు విలువ సుమారు 6000 కోట్లు యుంటుంది. దీనిలో 10 రకాలకుపైన ట్రైనింగ్‌లు ఇస్తారు. దేశ విదేశాల నుండి కూడా అభ్యర్థులు వచ్చి ట్రైనింగ్ పొందుతారు. అటువంటి దానిపై ఇప్పుడు కేంద్ర ప్రభుతుత్వానికి కన్ను పడింది. తేది. 21-02-2022న టెలికం మినిస్ట్రీ ఒక ఉత్తర్వు ద్వారా తమ ఆధీనంలో తీసుకుంటున్నామని చెప్పింది. దానికి దీటుగా ఎ.యు.ఎ.బి. స్పందించి ఆందోళన కార్యక్రమము నిర్వహించినది. తిరిగి తేది. 25-02-2022 న టెలికం మినిస్ట్రీ మరొక ఉత్తర్వు ఇచ్చి యదాస్థితిని కొనసాగించాలని చెప్పింది. ఇది తాత్కాలికమైనది. మళ్లీ ఎప్పుడు తిరుగతోడుతారో తెలియదు. ఈ కేంద్ర ప్రభుత్వము యొక్క నిగూడమైన ఎజెండా ఇప్పుడు అందరికి తెలియవచ్చింది. కేంద్ర ప్రభుత్వానికి మా ఆస్తుల మీద యున్న ప్రేమ, ఉద్యోగుల సంక్షేమము మరియు బి.ఎస్.ఎన్.ఎల్‌ను కాపాడాలనేది వారి ధ్యేయము కాదని తెలుస్తుంది.

5) కేంద్రంలో నున్న ప్రభుత్వము పి.ఎస్.యు.లను మూసి వేయాలనే దురాలోచనలోయున్నది. ఇప్పుడు ఎల్.ఐ.సి.ని బి.పి.సి.ఎల్.ను., రైల్వేలను టార్గెట్ చేసుకొని పావులు కదుపుచున్నది. ఏయిర్ ఇండియాను పేరు లేకుండా చేసింది. బి.ఎస్.ఎన్.ఎల్.కు 4 జి నెట్‌వర్క్ గూర్చి 44 వేల కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించారు. అవి బి.ఎస్.ఎన్.ఎల్.కు రావు. టాటా వారికే చెందుతాయని తెలుస్తున్నది. బి.ఎస్.ఎన్.ఎల్., టి.సి.ఎస్.తో టైఅప్ అయ్యి 4 జి ని ప్రవేశపెట్టాలని ప్రయత్నంలో వున్నది. మిగతా ఆపరేటర్లు 5 జి కి వెళ్తుంటే మనము 2 జి , 3 జి నుండి 4 జి కి రావడానికి సుమారు 4 సంవత్సరములకు పైగా కాలంపట్టింది. ఇక మన మార్కెట్‌లో మన పరిస్థితి అగమ్య గోచరముగా వున్నది. కానీ మన అధికారులు రెవెన్యూ పెంచాలని క్రింది స్థాయి ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారు. ఇది సరికాదని సి.జి.ఎం. గారికి చెప్పాము. సంస్థ బాగుపడాలంటే అందరం కలిసి పనిచేయాలి. వంటెద్దు పోకడలతో సాధించుట కష్టం. ఏది ఏమైనా బి.ఎస్.ఎన్.ఎల్.కు మంచిరోజులు రావాలిని కోరుకుంటున్నాము. ఒక వైపు అభివృద్ధి అంటూ వి.ఆర్.ఎస్. తర్వాత మిగిలిన వారిని కుదిస్తూ, ఔట్ సోర్సింగ్‌పైన ఎక్కువగా ఆధారపడుతూ కోట్ల రూపాయలు ఖర్చు చేయుట దేనికి మంచిది? గ్రహించాలి. కొత్త నియామకాలు లేవు, కారుణ్య నియామకాలకు నీళ్ళు వదిలినారు. ఇలా మన పి.ఎస్.యు.లోనే కాకుండా అన్నింటిలో ఇదే పరిస్థితి మొదలైందని తెలుస్తుంది.

6) ఇవే కాకుండా కేంద్ర ప్రభుత్వము కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టుట, మరియు వారికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకొనుట సహించరానిది. బడ్జెట్‌లో ఎవరికి మేలు జరిగింది? కార్పోరేట్ సంస్థలకు మరియు వారి అధిపతులకు తప్ప. ఉద్యోగులకు, మధ్య కుటుంబీకులకు ఇన్‌కం టాక్స్‌లో రాయితీ వస్తుందంటే అది కూడా లేదు. కానీ ఉదయం నుండి సాయంత్రం వరకు సామాన్య ప్రజలు జి.ఎస్.టి. పేరు మీద టాక్సులు చెల్లించుట చూస్తున్నాము. కావున కేంద్ర ప్రభుత్వ కార్మికుల వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ తేది. 28, 29 మార్చ్ 2022 లలో దేశవ్యాప్తంగా రెండు రోజుల సమ్మె చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. మన యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశము గత నెలలో గౌహతిలో తీసుకున్న నిర్ణయం ప్రకారము మనము కూడా ఈ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించాము. కావున ఈ రెండు రోజుల దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

7) జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి. తేది. 08-04-2022న కా॥ ఓ.పి. గుప్తా గారి శత జయంతి, కావున సమావేశాలు ఏర్పాటు చేసి వారి శత జయంతిని ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

8) సర్కిల్ కాన్ఫరెన్స్ తర్వాత వీలున్న ప్రదేశాలలో బ్రాంచీలను ఏర్పాటు చేయాలని కోరగా అదిలాబాద్ జిల్లా వారు నిర్మల్ పట్టణములో ఒక బ్రాంచిని ఏర్పాటు చేసినారు. వారికి ధన్యవాదములు. కావున మిగతా వారు కూడా ఈ పద్ధతిని కొనసాగించాలని మనవి.

*ఉద్యమాభివందనములతో...*

**(ఎ.రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.